వరంగల్ వాయిస్
Evening Daily
సంపుటి : 04 | సంచిక : 02
పేజీలు : 08 | వెల: రూ.5/-
శుక్రవారం
సెప్టెంబర్ 06, 2024
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net



## తెలంగాణ ఉద్యమకారుడు..
# జిట్టా బాలకృష్ణారెడ్డి అస్తమయం

తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు 'జిట్టా బాలకృష్ణారెడ్డి' అనారోగ్య కారణాలతో శుక్రవారం ఉదయం తుది శ్వాస విడిచారు. గత కొన్ని రోజులుగా ఆయన బ్రెయిన్ ఇన్ఫెక్షన్ తో సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఉదయం ఆయన ఆరోగ్యం మరింత విషమించడంతో తుది శ్వాస విడిచారు. – **వరంగల్ వాయిస్, హనుమకొండ**




- ఇది కేవలం నినాదం కాకూడదు
- అందరి నాదం కావాలి
- ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో క్యాన్సర్ ముప్పు
- రేపే వినాయక చతుర్థి

# మట్టి గణపతులను పూజిద్దాం

## పర్యావరణాన్ని కాపాడుదాం





ముక్కోటి దేవతల్లో తొలి పూజలు అందుకునే ఆది దేవుడిని భక్తి శ్రద్ధలతో కొలుచుకునే శుభదినంకోసం హిందువులంతా ఎదురుచూస్తుంటారు. బొజ్జ గణపయ్యను కొలిచేందుకు మనమంతా ఎంతో ఉత్సాహంగా ఎదురు చూస్తున్న శుభతరుణం వచ్చేసింది. తరతమ భేదాలు లేకుండా కలిసి కట్టుగా నిర్వహించుకునే అతి ముఖ్యమైన పండుగల్లో వినాయక చవితి ఒకటి. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఊరు, వాడ గణపతి బప్పా మోరియా మంగళ మూర్తి మోరియా నినాదాలతో మారు మోగుతుంది. అయితే ఇక్కడే మనమొక విషయం గుర్తు పెట్టుకోవాలి. ప్రకృతిని మనం ప్రేమిస్తే..అది మనల్ని ప్రేమిస్తుందన్న విషయం మరువరాదు. ప్రకృతి ప్రేమికులు ప్రతి ఏటా 'మట్టి గణపతులను పూజిద్దాం..పర్యావరణాన్ని కాపాడుదాం' అన్నది కేవలం నినాదంగానే మిగిలిపోకుండా దానిని ప్రతి ఒక్కరూ ఆచరించేందుకు ముందుకు రావాలి. ప్రకృతి ప్రకోపిస్తే దానిని తట్టుకోవడం మన తరం కాదన్నది గుర్తుంచుకోవాలి. ఇప్పటి వరకు జరిగిన ప్రకృతి విలయాలు మన నిర్లక్ష్యం కారణంగానే జరిగాయన్న విషయం మరిచిపోవద్దు. రేపటి తరాన్ని బతికించుకోవాలంటే ఇకనైనా జనం మేలుకోవాలి.. ప్రకృతిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందంటూ వరంగల్ వాయిస్ పిలుపునిస్తోంది.

- వరంగల్ వాయిస్, వరంగల్



# కాలుష్య రహిత సమాజం కోసం పాటుపడాలి

**ఎంపీ డాక్టర్ కడియం కావ్య పిలుపు..**



# రాజకీయాలు, విమర్శలు కాదు

- ప్రజలకు న్యాయం జరగాలి
- పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్



www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

శుక్రవారం, సెప్టెంబర్ 06, 2024

# మట్టి గణపతులను పూజిద్దాం..



- పర్యావరణాన్ని కాపాడుదాం
- ఇది కేవలం నినాదం కాకూడదు
- అందరి నాదం కావాలి
- ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో క్యాన్సర్ ముప్పు
- రేపే వినాయక చతుర్థి

**వరంగల్ వాయిస్, వరంగల్ :** హిందువుల పండుగల్లో వినాయక చవితికి ఉన్న ప్రత్యేకతే వేరు. అంతా కలసి ఊరూ వాడా సంబరంగా జరుపుకునే పండుగ ఇది. భారీ విగ్రహాల నుంచి చిన్న బొమ్మల వరకూ అందరకీ అందుబాటులో ఉండే భగవంతుడు వినాయకుడు. ఇక్కడ ఉండాల్సింది భారీతనం కాదు భక్తి ఉంటే చాలు అని చాటిచెప్పడమే వినాయక చవితి ప్రత్యేకత.



పండగలు, సంప్రదాయాల పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతను కూడా తీసుకోవాల్సిన తరుణమిది. సునిశితంగా గమనిస్తే.. ప్రతి పండగ వెనకా ఓ మహోన్నత లక్ష్యం దాగి ఉంటుంది. ప్రకృతిలో మమేకమవుతూ నేల–నీరు, చెట్టు – పుట్ట తదితర ప్రకృతి శక్తులన్నింటినీ ఆరాధించడం మన సంస్కృతిలో భాగంగా కొనసాగుతోంది. ఇదే మన భారతీయ సంస్కృతి గొప్పదనం. అందుకే వినాయక చవితి ఉత్సవాల్లో కాలుష్యానికి కారణమయ్యే, ప్రజలకు ఇబ్బందులు సృష్టించే పద్ధతులను పక్కనబెట్టి, పర్యావరణ హిత గణపతులకు ప్రాధాన్యమిద్దాంమంటూ ప్రతి ఒక్కరు ప్రతిన బూనాల్సిన తరుణం ఆసన్నమైంది.

## భవిష్యత్ తరాలకు ముప్పు..

వివిధ రకాల రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసే విగ్రహాల వల్ల ఏర్పడిన కాలుష్యంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోంది. మన భక్తి వల్ల భవిష్యత్ తరాలకు ముప్పు వాటిల్లడం మంచిది కాదు. ఈ చిన్న విషయాన్ని అర్థం చేసుకుంటే చాలు.. మట్టి గణపతి కోసం గట్టి సంకల్పం తీసుకోవచ్చు. గొప్పలకు పోయి మనకు మనమే నష్టం చేసుకునేకంటే.. ఉన్నంతలో పండగ చేసుకొని పది మందికి మంచిని పంచిపెట్టడం మేలు.

## జన సందోహం..

శనివారం వినాయక చతుర్థి సందర్భంగా వ్యాపార కూడళ్లు జన సందోహంగా మారాయి. పండుగ సామాన్లు కోనేందుకు పెద్ద ఎత్తున తరలి రావడంతో రహదారులు ట్రాఫిక్ తో కిక్కిరిసి పోయాయి. పలు ప్రాంతాల్లో ఇసుక వేస్తే రాలనంత జన సందోహం నెలకొంది. పండుగకు కావల్సిన పత్రి, పూలు, విగ్రహాలు, చెరుకు గడలు విక్రయించే వారితో రహదారులు నిండుకున్నాయి. ట్రాఫిక్ కు ఎక్కడా అంతరాయం కలుగకుండా ట్రాఫిక్ పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు.

## ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో ప్రమాదం..

ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో ప్రమాదం పొంచి ఉంది. ఇప్పటికే మన పర్యావరణం ప్రమాదకరస్థాయికి చేరిందని ఎంతోమంది పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. వాటినేమాత్రం పట్టించుకోకుండా కేవలం మన సంతోషం కోసం పక్క వీధిలో నిలిపిన విగ్రహం కంటే పెద్దది, బాగా కనిపించేది, అంతకంటే మంచి వెరైటీగా ఉండేదాన్ని ప్రతిష్టించేందుకు పోటీపడుతున్నాం తప్ప ప్లాస్టర్ ఆఫ్ ఫ్యారిస్ విగ్రహాల నిమజ్జనం తర్వాత ఆయా చెరువులు, కుంటలు ఎంతగా ప్రకృతికి విఘాతం కల్గిస్తాయో అనేది మాత్రం ఆలోచించడంలేదు. నిమజ్జనం తర్వాత ఆ నీరు పూర్తిగా కలుషితంగా మారుతోంది. శ్వాసకోస సంబంధ సమస్యలు, రక్తానికి సంబంధించిన వ్యాధులు, చర్మ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుంది. దీంతో పర్యావరణం పూర్తిగా కలుషితంగా మారి ప్రకృతి వైపరీత్యాలకు కారణమవుతోంది. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసిన విగ్రహాలను హైదరాబాద్ లోని హుస్సేన్ సాగర్ లో నిమజ్జనం చేయకుండా అడ్డుకట్ట వేస్తున్న ప్రభుత్వం పూర్తిగా వీటిని పూర్తిగా నిషేదించడంలో మాత్రం సఫలం కాలేకపోతోంది.

## మట్టి గణపతులనే పూజించాలి..

ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసినవి కాకుండా మట్టి గణపతులను పూజించడమే శ్రేయస్కరమని శాస్త్రం చెబుతోంది. పర్యావరణ ప్రేమికులు సైతం ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను మాత్రమే పూజిచాలంటూ విజ్ఞప్తి చేస్తున్నారు. మట్టి గణపతులను తయారుచేయడం ద్వారా కొంతయినా పర్యావరణాన్ని కాపాడుకోగలం అంటున్నారు. ఇంట్లో పూజించే చిన్న చిన్న వినాయక విగ్రహాలను పూర్తిగా మట్టితో తయారుచేస్తే అవి పర్యావరణహితంగా ఉంటాయంటున్నారు. నీటిలో సులభంగా కరిగిపోతాయని, ఎలాంటి రంగులను వాడకపోవడంతో నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉండదంటున్నారు. ఇక వీధుల్లో ప్రతిష్ఠించే పెద్ద విగ్రహాల తయారీలోనూ మట్టిని, పర్యావరణ హితమైన రంగుల్నీ వాడటం ద్వారా మేలు జరుగుతుందని నిపుణులు సూచిస్తున్నారు.

# ఐక్య ఉద్యమాలతోనే బీసీ హక్కుల సాధన

### మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్

### ఆల్ పార్టీ రౌండ్ టేబుల్ మీటింగ్ లో వివిధ పార్టీలు, సంఘాలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బీసీ హక్కుల సాధన కోసం, కామారెడ్డి డిక్లరేషన్ అమలు, సమగ్ర కుల జనగణన, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం వాటా సాధన కోసం పార్టీలకు అతీతంగా బీసీ సమాజం ఐక్య ఉద్యమాలు చేయాలని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా ఓబీసీ జాక్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కేంద్రం ప్రెస్ క్లబ్ లో తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ తాడిషెట్టి క్రాంతీకుమార్ అధ్యక్షతన శుక్రవారం ఆల్ పార్టీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. మహాత్మా పూలే చూపిన మార్గంలో బహుజన హక్కుల కోసం ఎన్నో పోరాటాలు జరిగిన వరంగల్ లో తెలంగాణ ఉద్యమం వల్ల వెనక్కి తగ్గారని, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో బీసీ హక్కుల సాధన ఉద్యమం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి స్వాగతోపాన్యాసం గొల్లపల్లి వీరస్వామి చేయగా ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్, విముక్త చిరుతల కచ్చి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలకర శ్రీనివాస్, ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ వైస్ చైర్మన్ పటేల్ వనజ, సీపీఐ హనుమకొండ కార్యదర్శి భిక్షపతి, సీపీఎం ప్రతినిధి డి.తిరుపతి, టీడీపీ అధ్యక్షుడు అర్షణపల్లి విద్యాసాగర్ రావు, బీజేపీ ప్రతినిధి బాణాల శ్రీనివాస్, ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు సాయిబాబా, కేడల ప్రసాద్, ఆధార్ పార్టీ యుగెందర్, ఆర్ పీఐ జన్ను సాంబయ్య, బీఎస్పీ ప్రతినిధి పల్లె ప్రశాంత్, తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్లు సోమ రామమూర్తి, చింతకింది కుమారస్వామి, ప్రొఫెసర్లు ప్రభంజన్ యాదవ్, సారంగపాణి, న్యాయవాదులు రాచకొండ ప్రవీణ్ కుమార్, ఎగ్గడి సుందర్ రామ్, గురిమిల్ల రాజు, వివిధ సంఘాల నాయకులు దారం జనార్ధన్, కొంగ వీరస్వామి, చుంచు రాజేందర్, చింతం ప్రవీణ్ కుమార్, కొండ్ర నరసింగరావు, పులి శ్రీనివాస్, చార్వాక, నాయిని భరత్, సింగారపు అరుణ, కొడిపాక దేవిక, ఐతం నగేష్, సద్గుణ, అనిశెట్టి సాయితేజ, కొండి కృష్ణ గౌడ్, వేణుమాధవ్, పెంద్యాల సుమన్, మామిడి రాకేష్, నలుబాల రవికుమార్, నారాయణగిరి రాజు, పి వెంకటచారి, తీగల లక్ష్మణ్ గౌడ్, తెలంగాణ కొమరయ్య, మిరాజ్ అహ్మద్ బేగ్, దుర్గా దాస్, రజిత, భారతి, హసీనా తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్ మాట్లాడుతూ సకల సామాజిక రంగాల్లో జనాభా దామాషా ప్రకారం వాటా కోసం జరిగే పోరాటంలో ఆల్ ఇండియా ఓబీసీ జాక్ ముందు నడుస్తుందన్నారు. చట్టసభల్లో బీసీ వాటా కోసం తెలంగాణలో 400 కిలో మీటర్ల పాద యాత్ర చేశామని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో పొందుపరిచిన అంశాలను సాధించడం కోసం పూలే, అంబేడ్కర్, పెరియార్, కొండా లక్ష్మణ్ బాపూజీ లాంటి మహనీయుల స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు.




# జర్నలిస్టులకు సన్మానం

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వాసవి క్లబ్ హనుమకొండ వారి ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. శుక్రవారం వరంగల్ వాయిస్ దినపత్రిక కార్యాలయంలో వాసవి క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి ఇరుకుల్ల శ్రీనివాస్, గౌరిశెట్టి శ్రీనివాస్, కందిమల్ల శ్రీనివాస్, జిల్లా క్యాబినెట్ కోశాధికారి పద్ధతి నాగభూషణం ఆధ్వర్యంలో సీనియర్ పాత్రికేయులు గడ్డం కేశవమూర్తి, సామల సూర్యప్రకాష్, గోలి రవి, పూజారి విజయకుమార్ లను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సమాజ హితం కోసం పాటుపడుతున్న జర్నలిస్టుల సేవలను క్లబ్ బాధ్యులు కొనియాడారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఆర్.రవిచంద్రన్ ఆదేశానుసారం ఈ కార్యక్రమాన్ని హనుమకొండ క్లబ్ నిర్వహించింది.

## పారిపెల్లి రవీందర్‌కు అభినందనల వెల్లువ



**వరంగల్ వాయిస్, జనగామ :** జిల్లాలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో భాగంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా డాక్టర్ పారిపెల్లి రవీందర్ గంగపుత్ర జనగామ జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారి, స్థానిక శాసన సభ్యుడి చేతుల మీదుగా జనగామ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు, ప్రశంశా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి, వరంగల్ గంగపుత్ర హౌసింగ్ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర అభినందనలు తెలిపారు. అనంతరం వారు వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ పాలక మండలి తరుపున కూడా శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుచూ రవీందర్ గంగపుత్ర రానున్న రోజులలో మరింత అంకిత భావంతో విధులు నిర్వహిస్తు విద్యార్థులకు మెరుగైన విద్య అందిస్తు రాష్ట్ర జాతీయ స్థాయిలో అవార్డులు కైవసం చేసుకుంటూ నిరుపేద గంగపుత్రుల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు.

## మృతుల కుటుంబాలకు చల్లా పరామర్శ



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలో శుక్రవారం పరకాల మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి పర్యటించారు. పర్యటనలో భాగంగా పట్టణంలో ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందిన రాజీపేట గ్రామానికి చెందిన జర్నలిస్టు గువ్వ రాజేష్ తండ్రి గువ్వ రాములు, బిఆర్ఎస్ యువజన నాయకులు బొచ్చు బాబురావు తండ్రి బొచ్చు రాజయ్య కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

## బీజేపీ సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** భారతీయ జనతా పార్టీ సంయుక్త మోర్చాల సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ వన్నాల వెంకటరమణ ఆధ్వర్యంలో శుక్రవారం వరంగల్ నగరంలోని 21వ డివిజన్ ఎల్బీనగర్ లోని రాయన్ ప్యాలెస్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సంయుక్త మోర్చాల ఇంచార్జి డాక్టర్ వన్నాల వెంకటరమణ విచ్చేసి వారు మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలోనే బీజేపీ అగ్రగామిగా ఉంది. అదే విధంగా ప్రధాని నరేంద్ర మోదీ చేపడుతున్నఅనేక సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలు స్వచ్ఛందంగా సభ్యత్వం తీసుకుంటున్నారు. కాబట్టి, భారత దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే మన తెలంగాణలోనే సభ్యత్వం ఎక్కువగా చేయాలని రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపునివ్వడం జరిగింది. మన తెలంగాణలోని అన్ని జిల్లాల కంటే వరంగల్ జిల్లా ముందుండి సభ్యత్వాలు అధికంగా చేయాలని మోర్చాలన్నీ పోటీపడి సభ్యత్వాలలో దూసుకుపోవాలని వారు కోరారు. అదే విధంగా మోర్చాలతో సభ్యత్వం గురించి దిశా నిర్దేశం మనం చేపడుతున్నటువంటి సంక్షేమ పథకాలు వరంగల్ జిల్లాకు కేటాయించినటువంటి కేంద్ర ప్రభుత్వ నిధులు ప్రజలకు వివరించి సభ్యత్వాలు అధికంగా చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ సా, జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, మల్లాది తిరుపతిరెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు కాసు శిల్పా, సరిత, రాజేశ్వరి, శ్రావ్య, ఎస్సీ మోర్చా మార్టిన్ లూథర్, మాదాసిరాజు, ప్రవీణ్, మైనార్టీ మోర్చా గోవింద్ సింగ్, సమీర్, కిసాన్ మోర్చా ఇనుముల రాజు, రాజేష్ అపురూప, రజనీష్ నేత, తదితరులు పాల్గొన్నారు.

# కూలిపోయిన కల్వర్టును వెంటనే పునర్నిర్మించాలి

### సీపీఎం కార్యవర్గ సభ్యుడు బొల్లం అశోక్



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** తొర్రూర్ మున్సిపాలిటీ నాలుగో వార్డులో కూలిన కల్వర్టును వెంటనే పునర్నిర్మించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం తొర్రూరు పట్టణ కేంద్రంలో నాలుగో వార్డులో సైడ్ డ్రైనేజీ పై కూలిన కల్వర్టును సీపీఎం పార్టీ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది. అనంతరం సీపీఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్, మండల కార్యదర్శి ఎండీ యాకుబ్ లు మాట్లాడుతూ, తొర్రూరు పట్టణం మున్సిపాలిటీగా అభివృద్ధి అయినా కూడా మౌలిక వసతులు, సౌకర్యాలు మాత్రం అంతంత మాత్రంగానే ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తొర్రూరు మెయిన్ రోడ్డు తర్వాత రద్దీగా ఉండే రోడ్డు, నిత్యం పట్టణంలో ఉన్నటువంటి స్కూల్ బస్సులు ఆటోలు, అదేవిధంగా ప్రతి మంగళవారం పశువుల సంతకు వచ్చే వెహికల్స్ నడుస్తున్నటువంటి ఈ రోడ్డును అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు అన్నారు. మున్సిపాలిటీలో అన్ని వార్డులలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, డ్రైనేజీలను బాగు చేసి వాటిపైన కల్వర్టులు నాణ్యమైనవి నిర్మించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సీసీ రోడ్ల మీద ఉన్న శ్రద్ధ పాలకవర్గానికి డ్రైనేజీ వ్యవస్థ పైన లేకపోవడం వల్లే ఈ నష్టాలు జరుగుతున్నాయని వారు అన్నారు. గత రెండు రోజులుగా స్కూల్ బస్సులు నడవకపోవడం వల్ల స్కూలుకు వెళ్లే పిల్లలు తల్లిదండ్రులు కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే స్థానిక ఎమ్మెల్యే స్పందించి కూలిన డ్రైనేజీ, కల్వర్టును పునర్నిర్మించాలని కోరారు. కల్వర్టు రంధ్రం పడి నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు మున్సిపాలిటీ పాలకవర్గం, అధికారులు చోద్యం చూస్తూ అలస్యం చేయడం వల్ల మొత్తం కల్వర్టు కూలిందని, ఇప్పటికైనా అధికారులు మేలుకొని మున్సిపాలిటీలో ఉన్నటువంటి అన్ని డ్రైనేజీలను వెంటనే పునరుద్ధరించాలని కోరారు. లేకుంటే పట్టణంలో ఉన్నటువంటి ప్రజలందరినీ కలుపుకొని సీపీఎం పార్టీ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం టౌన్ కార్యదర్శి జమ్ముల శ్రీను, బొల్లం మమత, పస్తం భాస్కర్, శ్రీను, వెంకన్న, లింగయ్య, యాదగిరి, రామ ఊర్మిళ, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లి కృష్ణ కన్నుమూత

### సంతాపం తెలిపిన రాపోలు ఆనంద్ భాస్కర్



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** ప్రముఖ సినీ గీత రచయిత వడ్డేపల్లి కృష్ణ (76) కన్నుమూశారు. నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. వడ్డేపల్లి కృష్ణ కవి, సినీగేయ, లలిత గీతాల రచయిత, రెండు రోజుల క్రితమే తెలుగు సినీ రచయితల సంఘం ఆయన్ని జీవన సాఫల్య పురస్కారంతో సత్కరించింది. వందలాది లలిత గీతాలు ఆకాశవాణి, దూరదర్శన్ లో ప్రసారమయ్యాయి. 40కి పైగా నృత్య రూపకాలు రాశారు. ఎన్నో పుస్తకాలు ప్రచురించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. రెండు సినిమాలకు దర్శకత్వం వహించారు. ఆయన డైరెక్షన్ చేసిన 'ఎక్కడికి వెళ్తుందో మనసు' చిత్రంలో సాయికుమార్ కథనాయకుడిగా నటించారు. ఎన్నోపురస్కారాలు అందుకున్నారు. ఆటా, తానా వేడుకల్లో ప్రతి ఏటా, సాహిత్య చర్చల్లోను పాల్గొంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన దర్శకత్వం వహించి నిర్మించిన గోభాగ్యం లఘు చిత్రానికి అంతర్జాతీయంగా పలు పురస్కారాలు లభించాయి. బతుకమ్మ, రామప్ప రామణీయం లాంటి అనేక లఘు చిత్రాలకు నంది పురస్కారాలు వచ్చాయి. వడ్డేపల్లి కృష్ణ సిరిసిల్లలో చేనేత కుటుంబంలో జన్మించారు. హైదరాబాద్ నాగోల్ లో స్థిరపడ్డారు. పోస్టుమెన్ ఉద్యోగం చేశారు. ఆయన మృతిపై ప్రముఖ జర్నలిస్ట్, కాంగ్రెస్ సీనియర్ నేత రాపోల్ ఆనంద్ భాస్కర్ మృతిపై సంతాపం తెలిపారు. వడ్డేపల్లి కృష్ణ ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబ సభ్యులకు, ఆయన అనుచరులకు సానుభూతి తెలిపారు.

## దెబ్బతిన్న పంటలపై ప్రభుత్వానికి నివేదిక



**వరంగల్ వాయిస్, ములుగు :** భారీ వర్షాల కారణంగా మూడు మండలాల్లో దెబ్బతిన్న పంటల ప్రాథమిక అంచనా వివరాలు ప్రభుత్వానికి పంపడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి వి. సురేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మూడు మండలాల్లో వరి పంటకు నష్టం వాటిల్లింది. మూడు రోజుల పాటు ఏకధాటిగా కురిసిన వర్షంతో వరి పంట నీటిలో మునిగిపోవడం, ఇసుక మేటలు వేయడంతో రైతులు వరి పంట కోల్పోయారు. వర్షం కారణంగా దెబ్బతిన్న పంటల రైతులను అన్ని విధాలుగా ఆదుకోడానికి ప్రభుత్వం నివేదికలు కోరిందని, జిల్లాలో సెప్టెంబర్ మొదటి వారంలో భారీగా కురిసిన వర్షాలకు గోవిందరావుపేట మండలంలో 485 రైతులకు చెందిన 610 ఎకరాల వరి పంట దెబ్బతినగా, తాడ్వాయి మండలంలో 625 రైతులకు చెందిన 900 ఎకరాలు, ఏటూరునాగారం మండలంలో 20 రైతులకు చెందిన 30 ఎకరాల వరి పంట, జిల్లాలో మొత్తం1130 రైతులకు చెందిన 1540 ఎకరాలలో పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా వేయడం జరిగిందని ప్రభుత్వానికి పంపడమైనదని జిల్లా వ్యవసాయ అధికారి వి.సురేష్ కుమార్ తెలిపారు. మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి పంట నష్టం జరిగిన పొలాలను పరిశీలించి 33 శాతం కన్నా ఎక్కువ పంట నష్టం జరిగిన రైతుల వివరాలు సేకరిస్తున్నామని ఆయన తెలిపారు.

# విద్యార్థులను తీర్చిదిద్దే బృహత్తరమైన బాధ్యత ఉపాధ్యాయులది



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బృహత్తరమైన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందని, అటువంటి బాధ్యతలను నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులందరూ మన సమాజాన్ని ముందుకు నడిపించడంలో కీలక భూమిక పోషిస్తారని మాజీ కుడా చైర్మన్, మాస్టర్ జి విద్యాసంస్థల అధినేత సుందర్ రాజ్ తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ సుబేదారి హనుమకొండ ఆధ్వర్యంలో నిర్వహించిన టీచర్స్ డే వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆయన ప్రస్తుత సమాజంలో గురువులు నిర్వర్తించవలసిన బాధ్యతలను గుర్తు చేశారు. నోబెల్ ప్రొఫెషన్ లో ఉన్నందుకు ఉపాధ్యాయులు అందరూ గర్వపడాలన్నారు. లయన్స్ క్లబ్ సుబేదారి హనుమకొండ ఆధ్వర్యంలో హనుమకొండలోని డ్రీమ్ ల్యాండ్ గార్డెన్స్ లో టీచర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో వివిధ ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు చెందిన ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు ఏ వేమా రెడ్డి, తాళ్లపల్లి గ్రేసమ్మ, రిజ్వానా యాస్మిన్, గోలి ఉషారాణి, డి. రఘు, ఏ.బుచ్చిరెడ్డి, కే.రవీందర్ రెడ్డి, సిరికొండ శ్రీలత, బుర్ర అశోక్, రాంగోపాల్ రెడ్డి తదితరులను, అలాగే ప్రైవేట్ పాఠశాలలలో పని చేస్తున్న ఉత్తమ గురువులు మహమ్మద్ ఖాజా ఫరీదుద్దీన్, అనంతుల సుమన్ తదితరులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సుబేదారి హనుమకొండ అధ్యక్షురాలు డాక్టర్.వీణా శ్రీనివాస్, సెక్రటరీ మహమ్మద్ సలీముద్దీన్, ట్రెజరర్ నరేందర్, జోనల్ చైర్మన్ సిరికొండ భాస్కర్ రావు, రీజనల్ చైర్మన్ జన్నపురెడ్డి రాజిరెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ సుబేదారి చార్టర్డ్ ప్రెసిడెంట్ నేతాని శ్రీనివాస్ రెడ్డి, అడ్మినిస్ట్రేటర్ బుచ్చిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ అనిల్, వైస్ ప్రెసిడెంట్ 2 కోటిని శ్రీనివాస్, బుర్ర అశోక్, చంద్రిక తదితర లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

వరంగల్ వాయిస్ Evening Daily
శుక్రవారం 06, సెప్టెంబర్ 2024
www.warangalvoice.net

# మట్టి విగ్రహాలను పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

## జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

**వరంగల్ వాయిస్, ములుగు :** మట్టి విగ్రహాలను పూజించడం వల్ల పర్యావరణను పరిరక్షించడంతో పాటు వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించి భవిష్యత్ తరానికి మంచి వాతావరణం కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ప్రజలను కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తన ఛాంబర్స్‌లో బాల సదనం బాలికలకు, అంగన్‌వాడీ టీచర్లకు మట్టి వినాయక విగ్రహాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అందరికీ గణేష్ ఉత్సవాల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఆ విఘ్నేశ్వరుడు మీ జీవితాల్లో ఎలాంటి విఘ్నాలు లేకుండా శుభం కలిగేలా ఆశీర్వాదం ఉండాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనక విగ్రహాలతో వాతావరణ కాలుష్యంతో చిన్న వయసులోనే క్యాన్సర్, డయాబెటిస్, గుండె జబ్బులు, కిడ్నీ సమస్యలు, వ్యాధులు వస్తున్నందున ప్రజలు ఇప్పటి నుంచి మార్పులు చేపట్టి భవిష్యత్ తరానికి మంచి వాతావరణం అందించాలన్నారు. మట్టి వినాయకులు పెడితే ఆశీర్వాదం పుణ్యం ఎక్కువ ఉంటుందని, అందరూ మట్టి వినాయకులు పెట్టాలని ఆయన కోరారు. డీడబ్ల్యూవో స్వర్ణలత లెనినా, సీడీపీఓ శిరీష, సూపర్‌వైజర్ కావ్య, చిల్డ్రన్స్ హోం సూపరింటెండెంట్ సుమతి, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారిణి కృష్ణవేణి, ఏవోటీలు, చిల్డ్రన్‌హోమ్ బాలికలు పాల్గొన్నారు.



# మట్టి గణపతిలను పూజించండి



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ కాశిబుగ్గలోని బిట్స్ అశ్మాక ఉన్నత పాఠశాలలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం విద్యార్థులు రకరకాల మట్టి వినాయక ప్రతిమలను అందంగా తయారు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు జరుపుకునే అనేక పండగలలో వినాయక చవితికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, వినాయకుడు విఘ్నాలకు అధిపతి అని ఏ పని ప్రారంభించిన మొదటిగా గణపతిని పూజిస్తారని, ప్రజలందరూ మట్టి గణపతిని పూజించాలని, దీనివల్ల పర్యావరణాన్ని కాపాడగలమని, నీటి కాలుష్యాన్ని నివారించగలమని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సంతోష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏకశిలా స్కూల్‌లో..



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రెడ్డి కాలనీలోని ఏకశిలా కాన్సెప్ట్ స్కూల్ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ మట్టి విగ్రహాలని పూజించాలని, పర్యావరణానికి మేలు చేసే విధంగా గణపతి నవరాత్రులు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. కృత్రిమమైన, విషపూరిత రసాయనాలతో కూడిన విగ్రహాలను పూజించడం పర్యావరణానికి చేటు చేయడమేనని పేర్కొన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవడం మన బాధ్యత అని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు స్వయంగా మట్టి, పిండితో తయారు చేసిన విగ్రహాలను కాలనీవాసులకు అందజేశారు. మట్టి విగ్రహాలని పూజించాలని పర్యావరణాన్ని కాపాడాలంటూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ స్వప్నారెడ్డి, ఉపాద్యాయులు జయ, శోభ, హరినాథ్, స్వామి, పవన్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దామెరలో..



**వరంగల్ వాయిస్, దామెర :** ఏకశిల ప్రైమ్ దామెర పాఠశాలలో వినాయక చతుర్థి ఉత్సవాలను ముందస్తుగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏకశిల విద్యా సంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్నిఉద్దేశించి ఏకశిల విద్యాసంస్థల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు తల్లిదండ్రులకు వినాయక చవితి శు భాకాంక్షలు తెలియజేశారు. వినాయక చవితికి మట్టితో చేసిన విగ్రహాలను పూజించి, పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత చాలా అవసరమని తెలియజేశారు. మట్టితో వినాయకులను తయారుచేసిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ మణి కుమార్, స్టాఫ్ ఇంచార్జి విజయ్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ టీచర్ మౌనిక, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కుమార్ పల్లిలో..



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పర్యావరణానికి మేలు చేసే మట్టి వినాయకులను మాత్రమే ప్రతిష్టించి, పూజించాలని ప్రముఖ సామాజికవేత్త పర్యావరణ ప్రేమికులు నిమ్మల శ్రీనివాస్ అన్నారు. హనుమకొండ కుమార్ పల్లిలోని రికార్డ్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు కుసుమ సురేష్ ఏర్పాటు చేసిన ఉచిత మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బైరి లక్ష్మితో పాల్గొని ఆ200 విగ్రహాలను , వినాయక వ్రత కల్ప పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రికార్డ్ సర్వీస్ సొసైటీ సెంట్రల్ కోఆర్డినేటర్ కుసుమ కవిత, ముఖ్య కార్యదర్శి కుసుమ రమేష్ పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాలు ఉపయోగించండి

## జేవీవీ మరిపెడ మండలాధ్యక్షుడు రామ్మోహన్



**వరంగల్ వాయిస్, మరిపెడ :** వినాయక చవితి పర్వదిన సందర్భంగా అందరం మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించాలని మరిపెడ మండలం జన విజ్ఞాన వేదిక అధ్యక్షుడు బయగాని రాంమోహన్ అన్నారు. ప్రస్తుత రోజులల్లో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ ఉపయోగించడం వల్ల ఎన్నో భయంకరమైన అనర్ధాలు ఏర్పడుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు, సునామీలు, కరువులు, వరదలు సంభవిస్తున్నాయి. అన్ని విఘ్నాలను తొలగించే వాడు వినాయకుడు అని అంటాము. అందువల్ల ఆ వినాయకుడి మట్టి విగ్రహాలను పూజిద్దాం. ప్రకృతిని కాపాడుకుందాం. మన సంస్కృతిని మన కళాకారులను కాపాడుకుందామన్నారు. "ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వద్దు, మట్టి విగ్రహం ముద్దు" అని, పర్యావరణానికి హాని కలిగించకుండా ప్రకృతి ప్రసాదించిన బంకమన్ను, సహజ రంగులు ఉపయోగించి గణేష్ విగ్రహాలను పూజిద్దామన్నారు. ఈ సందర్భంగా మరిపెడ ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులుగా బయగాని రామ్మోహన్ విద్యార్థుల చేత మట్టి గణేష్ విగ్రహాలను తయారు చేయించి, విద్యార్థుల ద్వారా వారి తల్లిదండ్రులకు, సమాజానికి ఈ విషయాన్ని అవగాహన కల్పించడమే జన విజ్ఞాన వేదిక ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో జేవీవీ కార్యదర్శి స్వప్న, జేవీవీ సమతా కన్వీనర్ రాజకుమారి, ఉపాధ్యాయులు దేవుల, నెహ్రూ, ప్రకాష్, శౌరి, రమేష్ రెడ్డి, ప్రసాదరావు, సారయ్య, జహేదా బేగం, సురేష్, బాబురావు, సుధా, మంజుశ్రీ, పద్మ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కివి పాఠశాలలో..



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని కరీమాబాద్ ప్రాంతంలో గల కివి పాఠశాల యాజమాన్యం పిలుపు మేరకు విద్యార్థిని విద్యార్థులు పర్యావరణ హిత గణనాథులను వివిధ రూపాలలో తయారు చేశారు. అందులో చక్కగా తయారు చేసినటువంటి విద్యార్థి విద్యార్థినిలకు బహుమతుల ప్రదానం చేయడం జరిగింది. పాఠశాల ప్రిన్సిపల్ సతీష్ మూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ హిత వినాయకులని ఉపయోగించాలని, పూజలు చేయాలని సూచన చేశారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ కృత్రిమ రంగులను ఉపయోగించడం వల్ల అవి నీటిలో హానికరమైనటువంటి రసాయనాలను వెదజల్లి నీరు కలుషితమవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రెసిడెంట్ అన్నదేవర ప్రవీణ్ కుమార్, పాఠశాల డైరెక్టర్ దాసి రజని, ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# మట్టి విగ్రహాల పంపిణీ



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక దేవుణ్ణి పూజించే వారు ప్రతి ఒక్కరు మట్టితో తయారు చేసిన విగ్రహాన్ని పూజించాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. శుక్రవారం మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో 50 మట్టి విగ్రహాలను కార్పొరేటర్ పంచిపెట్టారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలు ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రజలల్లో మార్పు వచ్చినట్లయితే సమాజానికి ఎంతో మేలు చేసిన వారవుతారని సూచించారు. మట్టి విగ్రహాలను పంపిణి కార్యక్రమంలో స్థానికులు పూజారి విజయ్, మరుపల్ల గౌతమ్, పోలేపాక రాజన్ బాబు, బిట్ల మహేష్, మేకల శరబంధం, మంద నవీన్, బోనాల గోపాల్, పసునూరి రమేష్, వేల్పుగొండ నర్సింగం, కుమ్మరి కుమార్ ఉన్నారు.

## కాజీపేట సోమిడిలో..



**వరంగల్ వాయిస్, కాజీపేట :** కాజీపేట పట్టణం, 62వ డివిజన్ సోమిడిలో కార్పొరేటర్ జక్కుల రవీందర్ స్వగృహం వద్ద గణపతి నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో మట్టిగణపతి విగ్రహాలను జక్కుల దంపతులు జక్కుల రమ రవీందర్ యాదవ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నీలక్క, ఆశవర్కర్ మహేశ్వరి, నాగలత, లావణ్య, రమ్య, శ్రీవాణి, భరత్, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, పలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## పీస్ కమిటీ, కాజీపేట ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో..



**వరంగల్ వాయిస్, కాజీపేట :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాజీపేట పట్టణ పీస్ కమిటీ, కాజీపేట ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో కాజీపేట ప్రభుత్వ పాఠశాలలో వినాయక చవితి సందర్భంగా శుక్రవారం దాదాపు 200 వినాయకుడి మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాజీపేట సీఐ సుధాకర్ రెడ్డి, పీస్ కమిటీ ప్రెసిడెంట్ సయ్యద్ సర్వర్, షేక్ మహమూద్, షేక్ హబీబ్, పిట్టల కళ్యాణ్, పర్వీన్, సజ్జు, బాబా, ముస్లిం కమ్యూనిటీ పెద్దలు, సభ్యులు, ప్రిన్సిపాల్, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు రాజేశ్వరరావు సాయం



**వరంగల్ వాయిస్, పరకాల :** సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, కుంకుమేశ్వర ఆలయ మాజీ చైర్మన్ కొలుగూర్ రాజేశ్వరరావు వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి తన వంతుగా పదివేల రూపాయలను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ వరదలో చిక్కుకున్న వారికి మన వంతు సహాయం చేయడం మానవ ధర్మం అన్నారు. దాతలు ఎవరైనా ఉన్నచో ముఖ్యమంత్రి సహాయ నిధికి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కోయ్యడ శీను పాల్గొన్నారు.

## విద్యార్థులకు షూల బహూకరణ



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో విద్యార్థులందరికీ ఈరోజు బాసని సుదర్శనం జ్ఞాపకార్థం వారి భార్యా పిల్లలు భాషని అరుణ, సృజన చైతన్యలచే వారి తరపున వారి సోదరుడు బాసని సుబ్రహ్మణ్యం విద్యార్థులందరికీ షూలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా బాసని సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థులందరూ కష్టపడి బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తమ పాఠశాలకు ఉపాధ్యాయులకు పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ సామల భిక్షపతి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, పద్మ, సదానందం, హాజీముద్దీన్, ఉదయ్ శ్రీ, సత్యప్రసాద్, రాజేష్, శర్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్‌గా కల్వల సత్యనారాయణ



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండల నూతన తహసీల్దార్గా కల్వల సత్యనారాయణ శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. పరకాల డివిజన్ ఎఫ్ సీఐలో డిప్యూటీ తహసీల్దార్ గా పనిచేసిన సత్యనారాయణ ప్రమోషన్ పై శాయంపేటకు బదిలీపై వచ్చారు. ఇక్కడ తహసీల్దార్ గా విధులు నిర్వహించిన జె.సుభాషిని హనుమకొండ ఆర్డీవో కార్యాలయానికి బదిలీ అయ్యారు. కొత్తగా వచ్చిన తహసీల్దార్ కు కార్యాలయ సిబ్బంది పూల మొక్క ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూత తహసీల్దార్ సత్యనారాయణ మాట్లాడుతూ సిబ్బంది ఒకరికొకరు సమన్వయంతో పనిచేసి కార్యాలయానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రభావతి, ఎమ్మార్ఐ శరత్ కుమార్, ఆర్ఐ రమేష్, సీనియర్ అసిస్టెంట్ అచ్చారావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ మృతదేహానికి కమాండెంట్ నివాళి



**వరంగల్ వాయిస్, మామునూర్ :** నాల్గవ బెటాలియన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న గుగులోతు బాలోజి (హెచ్ సీ1447), వయస్సు 52 సంవత్సరాలు ఆగష్టు 14 న ఉదయం విధులకు హాజరవడం కోసం తమ ఇంటి నుంచి బయలుదేరి బెటాలియన్ కు వస్తుండగా బెటాలియన్ మెయిన్ గేట్ వద్ద అతివేగంగా వస్తున్న ఇసుక ట్రాక్టర్ ఢీ కొట్టింది. గమనించిన సిబ్బంది కుటుంబ సభ్యులకు సమాచారం అందించి హుటాహుటిన సికింద్రాబాద్ లోని యశోద హాస్పిటల్ కు తరలించారు. అప్పటి నుంచి చికిత్స పొందుతూ గురువారం రాత్రి తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న కమాండెంట్ బి.ప్రకాష్ అంత్యక్రియలకు హాజరై హెడ్ కానిస్టేబుల్ పార్థీవ దేహానికి పూలమాల సమర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే అంత్యక్రియల ఖర్చుల కోసం బెటాలియన్ ఫండ్ నుంచి రూ.20000 కుటుంబ సభ్యులకు అందించారు. డిపార్ట్ మెంట్ తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొని వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు.

## విద్యార్థులకు సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించాలి

### పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.నరసింహరావు




**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఎల్ఎల్ బీ, డిగ్రీ, పీజీ కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు బ్యాక్ లాగ్ సబ్జెక్టులు రాసుకునేందుకు తక్షణమే సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించాలని పీడీఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.నరసింహారావు కాకతీయ యూనివర్సిటీ అధికారులను డిమాండ్ చేశారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీలో పీడీఎస్ యూ ఆధ్వర్యంలో విద్యార్థులకు సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించాలని కోరుతూ కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ప్రతినిధి బృందంగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బి.నరసింహారావు మాట్లాడుతూ గతంలో కరోనా కంటే ముందు కేయూ పరిధిలో డిగ్రీ, పీజీ, ఎల్ఎల్ బీ, ఇతర అన్ని కోర్సులలో ఒకటి లేదా రెండు సబ్జెక్టులు ఫెయిల్ అయిన విద్యార్థుల విద్య భవిష్యత్తుకు ఇబ్బంది కలగకుండా ఇన్స్టంట్, సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించేదని గుర్తు చేశారు. కానీ, కేయూ అధికారులు గత నాలుగు సంవత్సరాల క్రితం నుంచి సప్లమెంటరీ పరీక్షల నిర్వహణను రద్దు చేయడంతో విద్యార్థులు సంవత్సరాల తరబడి మళ్లీ సెమిస్టర్ వచ్చేంత వరకు ఎదురుచూడాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల విలువైన సమయం వృధా కాకుండా, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో వుంచుకొని యూనివర్సిటీ అధికారులు సప్లమెంటరీ పరీక్షల నిర్వహణకు చొరవ చూపి, విద్యార్థులు పరీక్షలు రాసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని, యూనివర్సిటీ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ రాష్ట్ర నాయకులు సతీష్, కాకతీయ యూనివర్సిటీ నాయకులు శశి, పృథ్వీ, శివ, సంగీత, అనూష, ప్రశాంత్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ హాస్టల్ ఎన్నికల మేనిఫెస్టో విడుదల



**వరంగల్ వాయిస్, హసన్‌పర్తి :** ఎర్రగట్టుగుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో ఈ నెల 22న జరిగే ప్రైవేట్ హాస్టల్ అసోసియేషన్ ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాన్ని అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న ఏరుకొండ పవన్ కుమార్ గౌడ్ శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏరుకొండ పవన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ వరంగల్ గ్రేటర్ పరిధిలో దాదాపు 400 ప్రైవేట్ హాస్టల్స్ ఉన్నాయని, ఈ హాస్టల్ సభ్యుల అందరిని ఒక్కతాటి మీదికి తీస్కోని రావడానికి ప్రయత్నం చేస్తానని, హాస్టల్ యాజమాన్య సభ్యుల అభివృద్ధి నా లక్ష్యం అని అన్నారు. నగరంలో ఉన్న అన్ని హాస్టళ్లలో ఒకే ఫీజు విధానాన్ని అమలు పరుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మానుపటి రమేష్, రత్నాకర్, కృష్ణ, సంగీత్ కుమార్, దివ్య, లక్ష్మి, కవిత, రోజా, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా గుండెల రాయుడు



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, జాతీయ ఉపాధ్యక్షుడు ఏటి ఆంజనేయులు, రాష్ట్ర అధ్యక్షుడు ఎలిగేండ్ల వెంకటేష్ ఆదేశాల మేరకు శుక్రవారం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్"చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి, గుండెల రాయుడుకు హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గుండెల రాయుడు మాట్లాడుతూ తనపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన జాతీయ అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ కు, జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులుకు, రాష్ట్ర అధ్యక్షుడు ఎలిగేండ్ల వెంకటేష్ కు, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్"చంటి ముదిరాజ్ కు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గుండెల రాయుడు మాట్లాడుతూ సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని అన్నారు. బత్తుల మహేష్ గౌడ్, మాదగోని శ్రీనివాస్ గౌడ్, బోధాస్ రాజు, జి.భాను ప్రసాద్, ఎండీ మున్నా, రింగు ధీరజ్, కొమ్ము రాజు, పందుల రాజు గౌడ్ పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** హనుమకొండ భీమారంలో గల ఏంటీఆర్ గార్డెన్ లో శుక్రవారం గీతాంజలి మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమెన్ ఎంపవర్ మెంట్ అండ్ కల్చరల్ ఫెస్టివల్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రాంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు తమకు లభించే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. మహిళలు మగవారి కంటే కొన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని, వారు ప్రస్తుత పరిస్థితుల్లో సృజనాత్మకత, కొత్త ఆలోచనతో సమాజంలో ముందుకు వెళ్తున్నారన్నారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా వెనుకంజ వేయకుండా తాము ఎంచుకున్న లక్ష్యం దిశగా అడుగులు వేయాలని, సమాజంలో ఉన్నత స్థానంలో నిలిచినపుడే మంచి గుర్తింపు లభిస్తుందన్నారు.

# తలసీమియా బాధితులకు డైనింగ్ హాల్ నిర్మిస్తా

## కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



**వరంగల్ వాయిస్, సుబేదారి :** కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి 55 వ పుట్టిన రోజు సందర్బంగా ఇనుగాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇనుగాల యువసేన సహకారంతో శుక్రవారం వేడుకలు హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ కాన్ఫరెన్స్ హాల్ లో ఘనంగా నిర్వహించి, తలసీమియా బాధితుల కోసం రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్ లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిధిగా కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి విచ్చేసి ప్రారంభించారు. ముందుగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఇనగాల చారిటబుల్ ట్రస్ట్, ఇనుగాల యువ సేన ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్త దాతలకు సర్టిఫికెట్లు అందచేసి అభినందించారు. అనంతరం తలసీమియా బాధితులకు పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్బంగా కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ తలసీమియా బాధితులను కాపాడేందుకు రక్త దాన శిబిరం ఏర్పాటుచేసిన ఇనుగాల చారిటబుల్ ట్రస్ట్, ఇనుగాల యువసేన అభిమానులను అభినందిస్తూ పేదలకు సేవ చేసే కార్యక్రమాలలో ముందుంటానని అన్నారు. ఈ సందర్బంగా తలసీమియా బాధితులు భోజనాలు చేయడానికి డైనింగ్ హాల్ అవసరమని ఈవీ శ్రీనివాస్ రావు తెలుపగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ తరుపున డైనింగ్ హాల్ నిర్మిస్తానని తెలిపారు. అనంతరం ఈవీ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పుట్టిన రోజు సందర్బంగా రక్త దాన శిబిరం నిర్వహించి రక్తం కొరత లేకుండా చూసి తోటి వారికీ సహాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవీ శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణు గోపాల్, బిల్లా రమణారెడ్డి, ఇనుగాల ట్రస్టీ మెంబర్లు డా.వివేకానంద రెడ్డి, సాయి స్వరూప్ గువ్వా, ఇనుగాల శ్రీలలిత రెడ్డి, ప్యానల్ డాక్టర్స్ డా.అనీష్ రెడ్డి భీమిడి, డా.పాఖాల సాకేత, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పింగిళి వెంకట రాం నర్సింహా రెడ్డి, బండ రత్నాకర్ రెడ్డి, ఇనుగాల యువ సేన ప్రెసిడెంట్ బొమ్మతి చంద్రపాల్, బి.అశోక్ రెడ్డి, రెడ్ క్రాస్ సిబ్బంది, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొని రక్త దానం చేశారు.

# జిట్టా బాలకృష్ణా రెడ్డి మరణం కలిచివేసింది

## మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం పరితపించిన గొప్ప మనస్సున్న యువ నాయకుడు, యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు జిట్టా బాలకృష్ణా రెడ్డి అకాల మరణం కలిచివేసిందని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఉద్యమకారుడికి కన్నీటి నివాళులు అర్పించారు. గొప్ప భవిష్యత్తు ఉన్న నాయకులు జిట్టా మరణం సమాజానికి తీరని లోటన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు.

# సీజనల్ వ్యాధులను అరికట్టాలి

## డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ అన్నారు. శుక్రవారం పర్వతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రం పరిధిలోని అమలవుతున్న ఆరోగ్య కార్యక్రమాలను పరిశీలించారు. అదేవిధంగా సిబ్బందితో సమావేశమై అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలను అందించాలని కోరారు. ప్రస్తుతం వర్షాలు విస్తృతంగా కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని, దీనికిగాను మండల పరిధిలోని సంబంధిత అధికారులను సమన్వయ పరుచుకొని వ్యాధి నిరోధక కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు. అనంతరం మండల పరిధిలోని గోపనపల్లి గ్రామంలో నమోదైన డెంగ్యూ వ్యాధిగ్రస్తురాలు ఇంటిని క్షేత్రస్థాయిలో పర్యటించి పలు సూచనలు చేశారు. గ్రామంలో చేపడుతున్న ఆంటీ లార్వల్ ఆపరేషన్, పైరిత్రం స్ప్రేను పరిశీలించారు. సాయంత్రం గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో ఫాగింగ్ చేయాలని సూచించారు. గ్రామంలో చేపట్టిన వైద్య శిబిరాన్ని సందర్శించి వైద్య సిబ్బంది ఇంటింటి జ్వర సర్వే చేపట్టి జ్వర పీడుతుల నుంచి రక్త నమూనాలు సేకరించి మందులను పంపిణీ చేయాలని తెలిపారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, కాచి చల్లార్చి వడబోసిన నీటినే తాగాలని, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను తినకుండా తాజాగా చేసుకున్న వేడిగా ఉన్న పరిశుభ్రమైన ఆహార పదార్థాలను సేవించాలని తద్వారా సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ఎన్ గోపాల్ రావు, స్థానిక వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ రాజ్, ఇంచార్జి ఏఎంఓ మాడిశెట్టి శ్రీనివాస్, సబ్ యూనిట్ ఆఫీసర్ యాదయ్య, హెచ్ఈఓ మూసా మహమ్మద్, హెల్త్ సూపర్ వైజర్ సదానందం, ఫార్మసిస్ట్ రాజేందర్, పీహెచ్ఎన్, హెచ్ వి వసంత, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి




**వరంల్ వాయిస్, హనుమకొండ :** ప్రభుత్వ జూనియర్ కాలేజీలో పనిచేసే (గెస్ట్ లెక్చరర్స్) అతిథి అధ్యాపకులకు ఉద్యోగ భద్రతను కల్పించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ ఏ.వెంకట్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి మాట్లాడారు. కొత్తగా రిక్రూట్ మెంట్ అయ్యే వారితో సంబంధం లేకుండా గెస్ట్ అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించి తగిన న్యాయం చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా 405 జూనియర్ కాలేజీల్లో గత పది సంవత్సరాల నుంచి 1654 మంది పనిచేస్తున్నారని, ఉద్యోగ భద్రత లేక, కనీస వేతనాలు అందక, ఇబ్బందులు పడుతున్న అతిథి అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనాలు అందించాలని తిరుపతి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఓ.చిరంజీవి, జిల్లా కమిటీ సభ్యులు కుమార్ స్వామి, డీవైఎఫ్ఐ నాయకులు జి.రాహుల్, ఆర్.అరవింద్‌లు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు



**వరంగల్ వాయిస్, బాల సముద్రం :** అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో బాలసముద్రంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో సభ్యత నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి ప్రణీత్ గౌడ్ మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ శాస్త్రీయ విద్యా విధానం కొరకై, విద్య ప్రైవేటీకరణ, విద్య కార్పొరేట్ కరణకూ వ్యతిరేకంగా ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ ఏకైక ఎజెండాగా పోరాడుతున్నదన్నారు. బీజేపీ ప్రభుత్వం విద్య కాషాయీకరణ, విద్య ప్రైవేటీకరణ వైపు చాలా ఆసక్తిగా అడుగులు వేస్తున్నదని అన్నారు. దేశంలో ప్రభుత్వ విద్యారంగాన్ని పేద, బడుగు బలహీన వర్గాలకు విద్యను అందని ద్రాక్షలా మారుస్తుందని మండిపడ్డారు. అందులో భాగంగానే నూతన జాతీయ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టిందని, దీంతో విద్యారంగంలో శాస్త్రీయత దెబ్బతింటుందని, విద్యా రంగం గుండు గుత్తగా కార్పొరేట్ కబంధ హస్తాల్లోకెళ్లే అతి పెద్ద ప్రమాదం దాగి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి వ్యతిరేకంగా విద్యార్థులు ఆందోళనలు, పోరాటానికి సిద్ధం కావాలని కోరారు. విద్యార్థులు విద్యతో పాటు తమ హక్కుల కోసం పోరాటం చేస్తూ ముందుకు సాగాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల చరణ్, కుక్కలా కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి కసరబోయిన రవితేజ, జిల్లా సమతి సభ్యులు కుశాల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం తరపున ఆదుకోవాలి



**వరంగల్ వాయిస్ మహబూబాబాద్ :** తనకు ప్రభుత్వం తరపున సాయం అందించాలని కోరుతూ హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్న శుక్రవారం ఎస్టీ జాతీయ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. 1992 నుంచి తాను మొక్కలు నాటుతూ వాటిని పరిరక్షిస్తూ పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తున్నాని తెలిపారు. ఉండటానికి ఒక ఇల్లు, పింఛన్ ఇప్పించి తనను ఆదుకోవాలని కోరారు. నా తుది శ్వాస ఉన్నంత వరకు రాబోయే భావితరాల కోసం మొక్కలు నాటుతూ పర్యావరణాన్ని రక్షిస్తానని పేర్కొన్నారు.

# పండుగ పూట జాగ్రత్తగా ఉండాలి



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** రేపు వినాయక చవితి పండుగ ఉంది గనుక నగరప్రజలందరూ పండుగకు కావాల్సిన పూజ సామాగ్రిలు, ఇతర వస్తువులు కొని వీధిలో ఉంటారు. ఈ విషయాన్ని గమనించి దొంగలు మీ పక్కనే మిమ్మల్ని గమనిస్తూ మీ పై జేబులో ఉన్న సెల్ ఫోన్లు దొంగలించే అవకాశం ఉంటుంది. కాబట్టి ప్రజలందరూ గుమ్మిగుడిన ప్రదేశాలలో మీ విలువైన వస్తువులను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. బస్సు ఎక్కేటప్పుడు లేదా దిగేటప్పుడు ఆటో ఎక్కేటప్పుడు లేదా దిగేటప్పుడు మీ హ్యాండ్ బ్యాగులు, లగేజ్ బ్యాగులు, మీ చిన్న పిల్లలను జాగ్రత్తగా చూసుకోగలరన్నారు. మీతో ప్రయాణించే తోటి ప్రయాణికులను కూడా నమ్మకూడదని తెలిపారు. వారు మిమ్మల్ని మాయమాటల్లో పెట్టి మీ వద్ద ఉన్న విలువైన వస్తువులను దొంగలించే అవకాశం ఉంటుంది. కాబట్టి, దయచేసి ప్రజలు మీ విలువైన వస్తువులను జాగ్రత్త చూసుకోవాలని వరంగల్ మట్టెవాడ సీఐ తుమ్మ గోపి సూచనలు తెలిపారు

# ఎంపీ ఈటలను సన్మానించిన బీజేపీ నేతలు



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** వరద బాధితులను పరమర్శించడానికి వెళ్తున్న మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ ను ఆత్మకూరు మండలంలోని బీజేపీ నాయకులు, ముదిరాజ్ సంఘం కులస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బలవంతుల రాజు, ప్రధాన కార్యదర్శి బయ్య పైడి, ఆచార్య ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్, కిసాన్ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, ఆత్మకూర్ మాజీ జడ్పీటీసీ టీగిల్ కారి సత్యనారాయణ, ఆత్మకూర్ మాజీ ఎంపీటీసీ భయ్యా రమారాజు, మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీలత, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# రైతు భూమిని అక్రమంగా పట్టా చేసుకున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండలంలోని వడ్లకొండ గ్రామానికి చెందిన ఎర్ర మల్లయ్య అనే రైతు మరణించక ముందే మరణించినట్లుగా పత్రాలు సృష్టించి సర్వేనెంబర్.185/7/1 లో (1.025) ఒక ఎకరం 25 గుంటల వ్యవసాయ భూమిని అక్రమంగా పట్టా చేసుకున్న వ్యక్తిపై, సహకరించిన వ్యక్తులు, అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ కు ఆర్ఎస్పీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా రైతు చనిపోక ముందే చనిపోయినట్లుగా పత్రాలు సృష్టించి అక్రమంగా పట్టా చేసుకోవడం హేమమైన చర్యగా భావించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పూర్తిస్థాయిలో సంబంధిత అధికారులు విచారణ జరిపించి నిరుపేద రైతుకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి సంఘటనలు పునరువృతం కాకుండా చూడవలసిన బాధ్యత స్థానిక తహసీల్దార్, అధికారులపై ఉందని ఆయన గుర్తు చేశారు.

# ఓం గం.. గం.. గం..

# గణేష



మన పండగలన్నీ ప్రకృతి ఆరాధనతో మమేకమై వుంటాయి. వినాయకచవితి పర్వదినంలో మనం అనేక పుష్పాలు, ఫలాలతో స్వామిని పూజిస్తాం. విఘ్నాలను నివారించే వినాయకుని పూజతో మనం పండగను జరుపుకొంటాం. చెరువుల్లో మట్టిని తవ్వి తీసుకుని వచ్చి వినాయకుడిగా చేసి, మళ్లీ చెరువలోనే పూజించిన పత్రీపూలతో నిమజ్జనం చేయడం వెనక శాస్త్రీయత ఉంది. మట్టిని తీసి మళ్లీ అది ఎరువుగా, చెరువు నీరు కాలుష్యరహితంగా కావడానికి జరిగే ప్రక్రియ ఇందులో ఇమిడి ఉంది. మంనం పూజించే మారేడు, ఉత్తరేణి వంటివి ఔషధ గుణాలు కలిగి ఉండడం వల్ల్నీటిని కాలుష్యం నుంచి కాపాడుతాయి. అందుకే వినాయకచవితి ఎన్నో ప్రత్యేకతలు కలిగిన పర్వదినంగా చూడాలి. ఏటా కొన్ని వేల గణపతి విగ్రహాలను రంగులతో అలంకరించి మండపాల్లో ఏర్పాటుచేయడాన్ని చూస్తుంటాం. అలాగే ప్రతిఇంట్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజ నిర్వహిస్తాం. వీటిని మట్టితో తయారుచేస్తేనే మన పర్యావరణం కాపాడకున్నవారం అవుతాం.



## అనాదిగా గణపతి పూజ..

- అనేకచోట్ల గణపతికి ప్రత్యేక ఆలయాలు
- వ్యాపారస్తులకు సిద్ధి వినాయకుడు
- ముంబైలో ప్రత్యేక ఆలయం ప్రసిద్ధం
- భారతీయులను ఏకం చేసిన వినాయక చవితి
- బాగంగాధర్ తిలక్ స్ఫూర్తితో ఏటా ఉత్సవాలు
- ప్రకృతితో మమేకం వినాయక పూజ
- మట్టి వినాయక పూజల వెనక ఆంతర్యం ఇదే
- చవితి పండగలోనూ పర్యావరణ పరమార్ధం
- మట్టి వినాయక పూజలో శాస్త్రీయత

వినాయకుడు విఘ్నాలను తొలగిస్తాడు కనుక ఆయనకే తొలిపూజ చేయడ ఆచారంగా వస్తోంది. విఘ్నేశ్వరుడు ప్రమథగణాలకు అధిపతి గనుక గణపతి అంటారు. అనేక పేర్లతో అలరారుతున్న గణనాధుడికి ప్రపంచ్యాప్తంగా పూజలు నిర్వహించడం హైందవ సంప్రదాయంలో భాగంగా మారింది. వినాయకుడికి ఎన్నో నామాలు ఉన్నట్లే, ఎన్నో రూపాలు కూడా ఉన్నాయి. వినాయకుడి కథ, వినాయక చవితి పూజావిధానం దాదాపు అందరికీ తెలిసినదే. వివిధ రూపాల్లో కొలువుదీరే వినాయకుడికి ప్రత్యేక ఆలయాలు కూడా ఉన్నాయి. సికింద్రాబాద్‌లో గణేశ్ ఆలయం ప్రసిద్ధి చెందింది. హైదరాబాద్లో అలా నాలుగైదు ఆలయాలు ప్రత్యేకంగా ఉన్నాయి. ఇకపోతే వరసిద్ధి వినాయక ఆలయం చిత్తూరు జిల్లా కాణిపాకం గ్రామంలో ఉంది. వరసిద్ధి వినాయకుడు ఇక్కడ స్వయంభువుగా వెలిశాడు.

ఈ ఆలయంలో వినాయకుని విగ్రహం నేటికీ బావిలోనే కనిపిస్తుంది. ఈ ఆలయాన్ని దర్శించుకున్న భక్తులు తమకు ఇష్టమైన పదార్థాన్ని స్వామివారికి వదిలిపెడితే కోరికలు తీరుతాయని నమ్మకం. అలాగే, కాణిపాకం వినాయకుడు సత్యప్రమాణాల వినాయకుడిగా కూడా ప్రసిద్ధుడు. ఇక్కడ వినాయకుని ఎదుట ప్రమాణం చేసిన వారు సత్యమే పలకాలని, అసత్యం పలికిన వారికి అనర్థాలు తప్పవని కూడా భక్తులు నమ్ముతారు. మహారాష్ట్రలోని ముంబైలో వరసిద్ధి వినాయకుడు కూడా బాగా ప్రసిద్ధి. ఇక్కడ వ్యాపారవేత్తలు తమారాధ్య దైవంగా కొలుస్తారు. కేరళలోని మధుర మహాగణపతి ఆలయం ఒకప్పుడు శివాలయం. పరమశివుడు మదరనాథేశ్వరునిగా ఇక్కడ వెలశాడు. స్వయంభువుగా వెలసిన శివలింగానికి తుళురాజులు ఆలయం నిర్మించారు. మదరు అనే వృద్ధురాలు ఈ శివలింగాన్ని కనుగొనడంతో ఆమె పేరిట ఇక్కడి శివుడు మదరనాథేశ్వరునిగా ప్రసిద్ధి పొందాడని ప్రతీతి. మైసూరు రాజ్యాన్ని పరిపాలించిన టిప్పు సుల్తాను చాలా ఆలయాలపై దాడులు చేసినట్లుగానే ఈ ఆలయంపైనా దాడి చేయడానికి వచ్చాడని చెబుతారు. మూషిక వాహనుడైన వినాయకుడు నెమలి వాహనంపై









కనిపించే అరుదైన ఆలయం ఇది. అందుకే ఇక్కడ వెలసిన వినాయకుడు మయూరేశ్వరుడిగా ప్రసిద్ధి చెందాడు. స్థానికులు 'మోరేశ్వర్' అని కూడా అంటారు. మయూరేశ్వరుడు వెలసినందున ఈ క్షేత్రానికి 'మోర్గాంవ్' అనే పేరు వచ్చింది. ఇది మహారాష్ట్రలోని పుణె జిల్లాలో ఉంది. మహారాష్ట్రలో ప్రాచీన వినాయక క్షేత్రాలు ఎనిమిది ఉన్నాయి. వీటిని అష్ట వినాయక క్షేత్రాలని అంటారు. అష్ట వినాయక క్షేత్రాలకు తీర్థయాత్రగా వెళ్లేవారు మోర్గాంవ్‌లోని మయూరేశ్వరుడి దర్శనంతో యాత్రను ప్రారంభించడం ఆనవాయితీ. ఇకపోతే రాజస్థాన్‌లోని రణ్‌థాంబోర్ కోటలో ఉన్న ఈ ఆలయంలోని వినాయకుడిని 'ప్రథమ గణేశ' అని కూడా అంటారు. దేశంలో ఇదే మొట్టమొదటి వినాయక ఆలయంగా భావిస్తారు. ఈ ఆలయంలో వెలసిన త్రినేత్ర గణేశ విగ్రహం దాదాపు ఆరున్నర వేల ఏళ్ల కిందటిదని అంచనా. రుక్మిణీ కృష్ణుల వివాహం జరిగినప్పుడు వారు తొలి ఆహ్వాన పత్రికను ఇక్కడి ప్రథమ గణేశునికే పంపారని స్థలపురాణ కథనం. అప్పట్లో రణ్‌థాంబోర్ కోటపై అల్లాఉద్దీన్ ఖిల్జీ దాడి చేశాడు. మధ్యప్రదేశ్‌లోని పురాతన నగరమైన ఉజ్జయినిలో వెలసిన గణపతి ఆలయం ఇది. శైవక్షేత్రంగా, శక్తిపీఠంగా పేరుపొందిన ఉజ్జయినిలో వెలసిన ఈ గణపతి భక్తుల చింతలను తీర్చుతాడని, అందుకే ఇక్కడి గణపతిని చింతాహరణ గణపతి అని, చింతామణి గణపతి అని కూడా అంటారు. ఈ ఆలయంలోని గణపతి స్వయంభువుగా వెలిశాడు. వృద్ధి, సిద్ధి సమేతంగా భక్తులకు దర్శనమిస్తాడు. ఉజ్జయినిలోని మహాకాలేశ్వరుడిని, మహాకాళిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులు మహాకాళేశ్వర ఆలయానికి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న చింతామన్ గణపతి ఆలయాన్ని కూడా తప్పనిసరిగా దర్శించుకుంటారు. పాండిచ్చేరిలో ఉన్న గణేశాలయం కూడా బాగా ప్రసిద్ధి చెందిందినదే.

### గణేశ అష్టోత్తర శత నామావళి

ఓం గజాననాయ నమః
ఓం గణాధ్యక్షాయ నమః
ఓం విఘ్నరాజాయ నమః
ఓం వినాయకాయ నమః
ఓం ద్వైమాతురాయ నమః
ఓం ద్విముఖాయ నమః
ఓం ప్రముఖాయ నమః
ఓం సుముఖాయ నమః
ఓం కృతినే నమః
ఓం సుప్రదీపాయ నమః ౧౦
ఓం సుఖ నిధయే నమః
ఓం సురాధ్యక్షాయ నమః
ఓం సురారిఘ్నాయ నమః
ఓం మహాగణపతయే నమః
ఓం మాన్యాయ నమః
ఓం మహా కాలాయ నమః
ఓం మహా బలాయ నమః
ఓం హేరంబాయ నమః
ఓం లంబ జఠరాయ నమః
ఓం హ్రస్వగ్రీవాయ నమః ౨౦
ఓం మహోదరాయ నమః
ఓం మదోత్కటాయ నమః
ఓం మహావీరాయ నమః
ఓం మంత్రిణే నమః
ఓం మంగళ స్వరూపాయ నమః
ఓం ప్రమోదాయ నమః
ఓం ప్రథమాయ నమః
ఓం ప్రాజ్ఞాయ నమః
ఓం విఘ్నకర్త్రే నమః
ఓం విఘ్నహంత్రే నమః ౩౦
ఓం విశ్వ నేత్రే నమః
ఓం విరాట్పతయే నమః
ఓం శ్రీపతయే నమః
ఓం వాక్పతయే నమః
ఓం శృంగారిణే నమః
ఓం అశ్రిత వత్సలాయ నమః
ఓం శివప్రియాయ నమః
ఓం శీఘ్రకారిణే నమః
ఓం శాశ్వతాయ నమః
ఓం బలాయ నమః ౪౦
ఓం బలోత్థితాయ నమః
ఓం భవాత్మజాయ నమః
ఓం పురాణ పురుషాయ నమః
ఓం పూష్ణే నమః
ఓం పుష్కరోత్షిప్త వారిణే నమః
ఓం అగ్రగణ్యాయ నమః
ఓం అగ్రపూజ్యాయ నమః
ఓం అగ్రగామినే నమః
ఓం మంత్రకృతే నమః
ఓం చామీకర ప్రభాయ నమః ౫౦
ఓం సర్వాయ నమః
ఓం సర్వోపాస్యాయ నమః
ఓం సర్వ కర్త్రే నమః
ఓం సర్వ నేత్రే నమః
ఓం సర్వసిద్ధి ప్రదాయ నమః
ఓం సర్వ సిద్ధయే నమః
ఓం పంచహస్తాయ నమః
ఓం పర్వతీనందనాయ నమః
ఓం ప్రభవే నమః
ఓం కుమార గురవే నమః ౬౦
ఓం అక్షోభ్యాయ నమః
ఓం కుంజరాసుర భంజనాయ నమః
ఓం ప్రమోదాత్త నయనాయ నమః
ఓం మోదకప్రియాయ నమః
ఓం కాంతిమతే నమః
ఓం ధృతిమతే నమః
ఓం కామినే నమః
ఓం కపిత్థవన ప్రియాయ నమః
ఓం బ్రహ్మచారిణే నమః
ఓం బ్రహ్మరూపిణే నమః ౭౦
ఓం బ్రహ్మవిద్యాది దానభువే నమః
ఓం జిష్ణవే నమః
ఓం విష్ణుప్రియాయ నమః
ఓం భక్త జీవితాయ నమః
ఓం జిత మన్మథాయ నమః
ఓం ఐశ్వర్య కారణాయ నమః
ఓం జ్యాయసే నమ
ఓం యక్షకిన్నర సేవితాయ నమః
ఓం గంగా సుతాయ నమః
ఓం గణాధీశాయ నమః ౮౦
ఓం గంభీర నినదాయ నమః
ఓం వటవే నమః
ఓం అభీష్ట వరదాయ నమః
ఓం జ్యోతిషే నమః
ఓం భక్త నిధయే నమః
ఓం భావ గమ్యాయ నమః
ఓం మంగళ ప్రదాయ నమః
ఓం అవ్యక్తాయ నమః
ఓం అప్రాకృత పరాక్రమాయ నమః
ఓం సత్య ధర్మిణే నమః ౯౦
ఓం సఖయే నమః
ఓం సరసాంబు నిధయె నమః
ఓం మహేశాయ నమః
ఓం దివ్యాంగాయ నమః
ఓం మణికింకిణీ మేఖలాయ నమః
ఓం సమస్త దేవతా మూర్తయే నమః
ఓం సహిష్ణవే నమః
ఓం సతతోత్థితాయ నమః
ఓం విఘాత కారిణే నమః
ఓం విశ్వగ్దృశే నమః ౧౦౦
ఓం విశ్వరక్షాకృతే నమః
ఓం కల్యాణ గురవే నమః
ఓం ఉన్మత్త వేషాయ నమః
ఓం అపరాజితే నమః
ఓం సమస్త జగదాధారాయ నమః
ఓం సర్వైశ్వర్య ప్రదాయ నమః
ఓం ఆక్రాంత చిద చిత్ప్రభవే నమః
ఓం శ్రీ విఘ్నేశ్వరాయ నమః ౧౦౮

ఇతి శ్రీ గణేశాష్టోత్తర శతనామావలిః సంపూర్ణమ్

### అథ సంకటనాశన శ్రీ గణపతి స్తోత్రమ్

1. ప్రణమ్య శిరసాదేవం గౌరీపుత్రం వినాయకమ్
   భక్తావాసం స్మరేన్నిత్య మాయుష్కామార్థసిద్ధయే
2. ప్రథమం వక్రతుండంచ ఏకదంతం ద్వితీయకమ్
   తృతీయం కృష్ణ పింగాక్షం గజవక్రం చతుర్ధకమ్
3. లంబోధరం పంచమం చ షష్ఠం వికటమేవచ
   సప్తమం విఘ్నరాజంచ ధూమ్రవర్ణం తథాష్టకమ్
4. నవమం బాలచంద్రంచ దశమంతు వినాయకమ్
   ఏకాదశం గణపతిం ద్వాదశంతు గజాననమ్
5. ద్వాదశైతాని నామాని త్రిసంధ్యం య: పఠేన్నర:
   నచవిఘ్న భయంతస్య సర్వసిద్ధికరం ప్రభో
6. విద్యార్థీ లభతే విద్యాం ధనార్జీ లభతే ధనమ్
   పుత్రార్థీ లభతే పుత్రాన్మోక్షార్థీ లభతే గతిమ్
7. జపేద్గణపతి స్తోత్రం షడ్మిర్మాసై : ఫలం లభేత్
   సంవత్సరేణ సిద్ధించ లభతే నాత్ర సంశయ :
8. అష్టభ్యో బ్రహ్మణేభ్యశ్చ లిఖిత్వాయ సమర్పయేత్
   తస్య విద్యాభవేత్సర్వాగణేశస్య ప్రసాదత :

**ఫలితం:** ప్రతి రోజు శ్రీ గణపతి స్తోత్రాన్ని చదివినట్లయితే మీరు చేయబోయే పనులలో అటంకాలు తొలగి విజయం చేకూరుతుంది. ఉద్యోగ ప్రయత్నాలు చేసేవారు, వ్యాపారం ప్రారంభించేటప్పుడు, పరీక్షలు వ్రాసేటపుడు ఇలా ఒకటని కాదు ఎలాంటి పనులలోనైనా ఆటంకాలు ఏర్పడితే ఆ విఘ్నాలు తొలగాలంటే ప్రతి రోజు ఈ శ్రీ గణపతి స్తోత్రం భక్తి శ్రద్దలతో చదవండి.

# కాలుష్య రహిత సమాజం కోసం పాటుపడాలి

## ఎంపీ డాక్టర్ కడియం కావ్య పిలుపు..

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాలుష్య రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురలు కడియం కావ్య పిలుపు నిచ్చారు. వినాయక చవితి సందర్భంగా మెడిహిల్ హాస్పిటల్ వారి సౌజన్యంతో జుబేదాస్ హోమ్ కేర్ హెల్త్ సర్వీస్ ఆధ్వర్యంలో హనుమకొండ కనకదుర్గ కాలనీలో శుక్రవారం ఏర్పాటు చేసిన మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమానికి కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మట్టి వినాయకులను పంపిణీ చేసిన ఎంపీ మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే విధంగా జుబేదాస్ హోమ్ కేర్ హెల్త్ సర్వీస్ ఆధ్వర్యంలో మట్టి గణపతులను పంపిణీ చేయడం అభినదనీయమన్నారు. మట్టిలో నుంచే సకల ప్రాణులు ఉద్భావించాయని చెపుతుంటారని అందుకే మట్టి వినాయకులనే పూజించాలని సూచించారు. మట్టి వినాయకుని పూజించడం అంటే మన ప్రకృతిని పూజించడంతో సమానమన్నారు. మనకు అలాంటి మంచి అవకాశాన్ని వినియోగించుకొని మట్టి వినాయకుడిని పూజించాలని కోరారు. వినాయక చవితి పండగ అంటేనే ప్రకృతితో ముడిపడి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడి హిల్ ఆస్పత్రి వైద్యుడు డాక్టర్ ఎండి హనీఫ్ హుస్సేన్, పర్యావరణ ప్రేమికులు కూచన మోహన్ రావు, మహమ్మద్ హుస్సేన్, జుబేదా బేగం, శర్మ తదితరులు పాల్గొన్నారు.

### వరంగల్ కలెక్టరేట్ లో..

పర్యావరణాన్ని పరిరక్షించే మట్టి వినాయకులను పూజించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పిలుపు నిచ్చారు. శుక్రవారం వరంగల్ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ సత్య శారద, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సునీతతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాలో రెండు వేల మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశామన్నారు. వివిధ రకాల రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసే విగ్రహాల వల్ల ఏర్పడిన కాలుష్యంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లనుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గుర్తు చేశారు.

### 42వ డివిజన్ లో..

రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ-మురళీధర్ రావు సహకారంతో అందిస్తున్న మట్టి గణపతి విగ్రహాల పంపిణీని శుక్రవారం 42వ డివిజన్ రంగశాయిపేటలోని మహిళా స్వశక్తి భవన్ లో స్థానిక కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, మాజీ కార్పొరేటర్ కెడల పద్మ జనార్ధన్, డివిజన్ అధ్యక్షులు సాంబేశం, నాయకులు, కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోపాల నవీన్ రాజ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కెడల జనార్ధన్, డివిజన్ అధ్యక్షులు ఏలుగు సాంబేశం, మెప్మా సీవో ప్రవీణ్, అర్బన్ నాయకులు తోట హరీష్, వేణుగోపాల్, నాయకులు ముత్తినేని రామమూర్తి, దామెరకొండ కరుణాకర్, పోశాల మల్లికార్జున్, కర్ర కుమార్, బోలుగొడ్డు అనిల్, పూసల కిరణ్, అవునూరి కుమార్, పాలకుర్తి సుమన్ గౌడ్, బండ్ల ప్రవీణ్, మజ్జిగ తిరుమల్, ఆవునూరి కుమార్, శంకేసి అనిల్, మునుకుంట్ల చంద్రమౌళి, జింక రమేష్, పోశాల మల్లికార్జున్, బైరి రామేశ్వర్, అనుమాండ్ల రమేష్, ఎండి బషీర్, రోడ్డ రంజిత్, అవునురి రవి, గౌడ సాంబయ్య, కంచ మల్లయ్య, వలుపదాసు కృష్ణ, వనం వేణు, ఆడెపు రఘు, కత్తెరపల్లి వేణు, సోమలక్ష్మి, మునుకుంట్ల విజయ, విలాసాగరం సంధ్య, బోల్లికొండ విజయలక్ష్మి, కానుగంటి పద్మ, వనం లావణ్య, హేమలత, బజ్జూరి రేణుక, మెప్మా కు చెందిన ఆర్పిలు బక్కి రమాదేవి, ఏలుగు రమ, చిమ్మని భార్గవి, బండారి శ్రీకళ, మహేశ్వరి, అనిత తదితరులు పాల్గొన్నారు.

### శివనగర్ లో..

వరంగల్ నగరంలోని శివనగర్ 34, 35 డివిజన్ ల ప్రజలకోసం శుక్రవారం పల్లవి హాస్పిటల్ సమీపంలో ఉచితంగా మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా శామంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి సమతుల్యత దెబ్బతినకుండా మట్టి విగ్రహాలనే వినియోగించాలన్నారు. ప్లాస్టిక్ రంగులు వినియోగించిన విగ్రహాలు భవిష్యత్తు తరాలకు విపత్తు అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళా అధ్యక్షురాలు విజయ రామచందర్, రాధిక పటూరి సుధాకర్, సింగం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### 32వ డివిజన్ లో..

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ-రవి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచితంగా గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు, ఓబీలు, అంగన్వాడిలు, ఆశాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### హనుమకొండలో..

మట్టితో చేసిన విగ్రహాలను పూజించి చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రవిణ్య కోరారు. ప్రజల్ని చైతన్యపరిచే విధంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి జిల్లా అధికారి ఆర్.సునీత, ఈఈ ఎం.సుభాష్ నాయక్, ఏఈఈ, టీజీపీసీబీ సిబ్బంది పాల్గొన్నారు.









# రాజకీయాలు, విమర్శలు కాదు

## ప్రజలకు న్యాయం జరగాలి
## పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** రాజకీయాలు కాదు.. విమర్శలు కాదు..ప్రజలకు న్యాయం జరగాలి..వరదలతో నష్టపోయిన వారికి పరిహారం అందాలి..అందుకోసమే మా ప్రయత్నం..అని మల్కాగ్గిజి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ అన్నారు. మహబూబాబాద్ లోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దొంగలు పడితే కొన్ని వస్తువులు ఉంటాయేమో కానీ వరద సర్వస్వం తీసుకుపోతుందన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో పాటు బండి సంజయ్ కూడా వరదతో నష్టపోయిన ప్రాంతాలను పరిశీలించారన్నారు. పరిహారం అందించాలని ఇప్పటికే కేంద్ర హోమ్ శాఖ మంత్రిని కోరామన్నారు. ఇంకా గ్రామాల్లో పంటనష్టం అంచనా వేయలేదన్నారు. కూలిన ఇళ్లు, చనిపోయిన పశుసంపద లెక్కే తీయలేదని దుయ్యబట్టారు. పరిహారం ప్రకటించారు తప్ప ఒక్క రూపాయి ఇవ్వలేదని విమర్శించారు. వెంటనే డబ్బులు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాసం వెంకటేశ్వర్లు, ధర్మారావు, సీతారాంనాయక్, కాళిప్రసాద్, విక్రమ్ రెడ్డి, జిల్లా బీజేపీ అధ్యక్షుడు యలమంచిలి వేంకటేశ్వర రావు, నాయకులు యాప సీతయ్య, మదన్ లాల్ పలువురు పాల్గొన్నారు.

# అనాథ బాలికకు ఎంపీ కావ్య అండ



- **అన్నీ విధాలా అండగా ఉంటానంటూ హామీ**
- **తల్లిదండ్రులను కోల్పోవడంతో అనాథగా మారిన బాలిక**

**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** వర్ధన్నపేట మున్సిపాలిటీ కేంద్రం కోనాపురానికి చెందిన ఎలికట్టే భాస్కర్ విధ్యుత్ షాక్ తో మరణించగా, అతరి భార్య స్వరూప అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో వారి కుమార్తె అనాథగా మారిన విషయం తెలుసుకున్న వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య వారి నివాసనికి వెళ్లి బాలికను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాలిక బాగోగులు చూసుకుంటానంటూ హామీ ఇచ్చారు. పాప బాధ్యతను ప్రభుత్వమే చూసుకునే విధంగా చర్యలు తీసుకోవాలంటూ ఐసీడీఎస్ అధికారులను ఆదేశించారు. అనాథగా మారిన బాలికకు, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాలికకు ఎలాంటి లోటు లేకుండా చూసుకోవాలని బంధువులకు సూచించారు. భవిష్యత్తులో బాలికకు ఏవిధమైన సహాయ సహకారాలు అవసరమైన అండగా ఉంటానని ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


